విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024   8 పేజీలు

ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే...

ప్రచార హోరు

- వైసీపీలో తొలగిన ప్రతిష్టంభన
- టీడీపీలో దాదాపు ఖరారు
- ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు
- ఒకరిపై ఒకరు విమర్శలు
- జిల్లాలోకి చేరిన చెవిరెడ్డి వర్గీయులు
- ఎవరి ప్రచారానికైనా జనం వారే
- డబ్బు మీద నడుస్తున్న ప్రచారం
- నియోజకవర్గం మారిన అభ్యర్థులు ముమ్మరంగా పరిచయ వేదికలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే రాజకీయ పార్టీలు ఎన్నికల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించగా తెలుగుదేశం పార్టీలో అభ్యర్థులు దాదాపు ఖరారు అయ్యారు. దీంతో బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రచార హోరులో నిమగ్నమయ్యారు. కొత్తగా నియోజకవర్గాలు మారిన అభ్యర్థులు కులాలవారీగా పరిచయ వేదికలను ఏర్పాటు చేసి విందులు ఇస్తుండగా సిట్టింగ్ అభ్యర్థులు వినూత్న రీతిలో ప్రచారానికి శ్రీకారం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగనున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి బాలినేనితో కలిసి దర్శిలో పాల్గొన్నారు. ఆయన వర్గీయులు జిల్లాలో ఇప్పటికే తిష్టవేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వైసీపీ, తెలుగుదేశం పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారిన ఈ రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించి టీడీపీని పూర్తిస్థాయిలో దెబ్బకొట్టాలని వైసీపీ చూస్తుండగా ఈసారి అధికారాన్ని చేజిక్కించుకోకపోతే జగన్ ఆగడాలను తట్టుకోలేమంటూ తెలుగుదేశం పార్టీ భావిస్తుంది. మొత్తం మీద ఇరుపార్టీలకు ఈ ఎన్నికలు చాలెంజ్‌గా మారాయి. దీంతో ఇప్పటి నుంచే ప్రచారంలో అభ్యర్థులు దూసుకుపోతుండగా ఇరుపార్టీలకు వచ్చే జనం మాత్రం ఎవరు డబ్బులు ఇస్తే వారికి తరలివెళు తున్నారు. మరి వీరి ఓట్లు ఎవరికి వేస్తారో తెలియదు కాని జనం మాత్రం ఇరు పార్టీల ప్రచారానికి మాత్రం వారే వస్తుండటం విశేషం.

జోరు పెంచిన వైసీపీ :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసే అభ్యర్థులు ఖరారు అయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దాదాపు ఖరారు కావడంతో ఇక ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మాజీ మంత్రి బాలినేనితో కలిసి మిగతా 2 లో ...

నేడు గ్రామీణ భారత్ బంద్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా సంయుక్తకిసాన్ మోర్చ కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నేడు గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. పారిశ్రామిక ఈ బంద్‌కు అందరూ సహకరించాలని కార్మిక సంఘాలు, రైతు సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం జిల్లా వ్యాప్తంగా బంద్‌ను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. గురువారం జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న బంద్‌లో గ్రామీణ ప్రజలు రైతులు, కూలీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిసాన్‌మోర్చ కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు.

'రాజధాని ఫైల్స్' చిత్ర ప్రదర్శన నిలిపివేత

2లో..

మార్కాపురం నుంచి పోటీ చేస్తున్నా..

ఆశీర్వదించండి

నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అన్నా పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కావున నియోజకవర్గ ప్రజలు సహకరించాలని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పట్టణంలోని సెవెన్‌హిల్స్‌లో జర్నలిస్టులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అందులో భాగంగా ఈ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాలకు దాదాపు 500 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. నియోజక వర్గంలోని అన్ని వర్గాలను కలుపుకొని సమన్వయంతో ముందుకెళ్తానని అన్నారు. మార్కాపురం మిగతా 2 లో ...

చరిత్రలో నిలిచేలా ఇంకొల్లులో..రా కదలిరా

- అధినేత చంద్రబాబు సభకు భారీ ఏర్పాట్లు
- సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యేలు
- ఎన్ని కుట్రలు చేసిన సభ నిర్వహించి తీరుతాం
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి, ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర - బాపట్ల : పర్చూరు నియోజకవర్గ ఇంకొల్లులో ఈనెల 17 న నిర్వహించనున్న రా.. కదలిరా సభ చరిత్రలో నిలిచేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముమ్మర ఏర్పాట్లు సాగుతున్నాయి. వైకాపా సర్కార్ అవినీతి, దౌర్జన్యాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంకొల్లులోని తారకరామా విజయభేరి ప్రాంగణం వేదికగా శంఖారావం పూరించనున్నారు. తెలుగుదేశం మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించనున్నారు. 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఈ వేదిక ద్వారా శంఖం పూరిస్తారు. బాపట్ల పార్లమెంటు చరిత్రలో నిలిచిపోయేలా కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. 20 ఎకరాలలో బహిరంగ సభ వేదికను తీర్చిదిద్దుతున్నారు. మరో 10,000 ఎకరాలలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేశారు. సభా వేదికకు వచ్చే ప్రాంతాలలో ఏడు చోట్ల పార్కింగ్ పనులు చక చకా సాగుతున్నాయి. ఇప్పటికే కార్యక్రమానికి సంబంధించి సభా వేదిక ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాదాపు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని నాయకులు భావిస్తున్నారు.సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని 6 మండలాలకు ఆరుగురు ఇంచార్జ్‌లను నియమించారు.అలాగే బాపట్ల పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు చేపట్టారు.

సభ నిర్వహించి తీరుతాం...
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ఈనెల 17న ఇంకొల్లులో టిడిపి శ్రేణులు తలపెట్టిన రా...కదలి రా...సభను నిర్వహించి తీరుతామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.కావాలని రాజకీయంగా సభను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. సభను మిగతా 2 లో ...

రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని కలిసిన బుజ్జి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నూతనంగా రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని కోవిలం పాడు సర్పంచి షేక్ బుజ్జి గురువారం తాడేపల్లిలోని సీఎంఓ క్యాంపు కార్యాలయంలో కలిశారు. నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన వైవీ సుబ్బారెడ్డికి బుజ్జి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తన తండ్రి సమానులైన కుటుంబ సభ్యులుగా భావిస్తున్న వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బుజ్జి వైవీ సుబ్బారెడ్డికి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..రా కదలిరా

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అన్ని అనుమతులతో దరఖాస్తు చేసినా అధినేత చంద్రబాబు పర్యటనను ప్రభుత్వం అడ్డుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.అన్ని అనుమతులకు దరఖాస్తు చేసినట్టు తెలిపారు.గతంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రను కూడ అడ్డుకున్నారని ఆయన గుర్తుచేశారు.సభను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సభను నిర్వహించి తీరుతామన్నారు.చట్ట ప్రకారం ప్రతిపక్ష నేత సభకు అనుమతిని ఇవ్వాల్సిన ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తుందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ దుయ్యబట్టారు.గడచిన నాలుగు సంవత్సరాలల్లో ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని తెలిపారు. ప్రభుత్వ పనితీరుని ఎండగట్టేందుకు వస్తున్న చంద్రబాబు సభను ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఎట్టి పరిస్థితుల్లో సభను విజయవంతం చేస్తామన్నారు.

పోటీ చేస్తున్నా..ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకెళ్తానని అన్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు నియోజకవర్గం నుంచి నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని 2024 వరకు మూడుసార్లు గిద్దలూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండుసార్లు గెలుపొందానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ ఆత్మీయ విలేకరుల సమావేశంలో ఏఎంసి చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు ఎస్‌కె ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాసులు పాల్గొన్నారు.

'రాజధాని ఫైల్స్' చిత్ర ప్రదర్శన నిలిపివేత

విశాలాంధ్ర-ఒంగోలు : రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతుల పోరాటాల నేపథ్యం కథతో నిర్మించిన రాజధాని సినిమా ఈనెల 15వ తేదీన విడుదలైంది. ఈ చిత్రం ట్రైలర్ విడుదలైనప్పటినుండి బాగా వైరల్ గా మారింది. ప్రధానంగా అధికారం లో ఉన్న వైసిపి నాయకులకు తలనొప్పిగా మారింది. ట్రైలర్ లో చూపిన హాట్ అంశాలు రాష్ట్రంలోని రైతాంగానికే కాకుండా, అమరావతి రాజధాని కోరుకునేవారికి,ప్రతిపక్ష పార్టీలను ఆకట్టుకోవటమే కాకుండా, సినిమాపై అంచనాలు పెంచాయి. సినిమా ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురు చూశారు. పది రోజులు ముందుగానే బుక్ మై షో ద్వారా ప్రేక్షకులు టికెట్లు రిజర్వేషన్ చేయించుకుని మరి థియేటర్లకు వెళ్లారు. ఒంగోలులో నీ గోపి థియేటర్లో సినిమా రిలీజ్ అయింది. సినిమా దాదాపు అరగంట నడిచిన తర్వాత సినిమాను నిలిపివేశారు. విషయం తెలియని ప్రేక్షకులు పదినిమిషాలు వేసి చూసిన తర్వాత బయటకు వచ్చి సినిమా నిలిపివేయడంపై థియేటర్ యాజమాన్యంతో వాగ్వివాదానికి దిగారు. సినిమాను ప్రదర్శించడానికి అనుమతులు లేవని, సినిమాను కోర్టు నిలిపివేసిందని పోలీసులు సర్ది చెప్పారు. అయితే తాము సినిమా కోసం పది రోజులుగా ఎదురు చూస్తున్నామని, మా దగ్గర టికెట్ డబ్బులు వసూలు చేసి సినిమా ఎందుకు చూపించారని, తాము ఖచ్చితంగా సినిమా చూడవలసిందేనని, సినిమా వేయాలని ప్రేక్షకులు పట్టుపట్టారు. దీంతో ఏమీ చేయలేని స్థితిలో థియేటర్ యాజమాన్యం టికెట్లు డబ్బులు వెనక్కి ఇవ్వటంతో గొడవ కొంతమేర సద్దుమణిగింది.

నేటి సమ్మెను జయప్రదం చేయండి

- సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు

విశాలాంధ్ర -ఒంగోలు : దేశంలో, రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టి, దేశాన్ని రక్షించాలని నినాదంతో ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవన్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో వీరు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ లేకపోతే పూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. డాక్టర్ స్వామి నరసింహ అమలు చేయకపోగా కార్పొరేట్ సంస్థలు అనుకూలమైన పాలను సాగిస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మిక హక్కులను హరించి వేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. దేశంలో మోడీకి ఒక నిమిషం కూడా పరిపాలన సాగించే హక్కు లేదన్నారు. రానున్న ఎన్నికలలో మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడాలన్నారు. ఈనెల 16 నిర్వహించే, బంద్ ను, సమ్మెలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-కనిగిరి : నవరత్నాల అమల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.గురువారం పట్టణంలోని ఒకటవ సచివాలయంలో ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులను, సచివాలయం సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించే ఏర్పాటు చేసిందన్నారు.వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి వారికి సర్వ హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటోందన్నారు.ఈ రిజిస్ట్రేషన్ డాకుమెంట్ ద్వారా బ్యాంకులలో లోన్లు పొందే అవకాశం ఉందన్నారు.కనుక లబ్ధిదారులందరూ జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ అశోక్ విఆర్ఓ నాగరాజు, బ్రహ్మ రెడ్డి. రామాంజనేయులు కౌన్సిలర్ రమణబోయన ప్రశాంతి శ్రీనివాసులు, సచివాలయం కన్వీనర్ జానీ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార హోరు

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దర్శిలో పాల్గొన్నారు. దర్శి నియోజకవర్గం అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గత 20 రోజుల నుంచి నియోజకవర్గంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కూడా అదే పనిలో ఉన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి కొత్తగా బరిలో దిగనున్న చంద్రశేఖర్ అక్కడ వైసీపీ క్యాడర్‌ను కలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. కులాల వారీగా ప్రత్యేక బేటీ అవుతున్నారు. యర్రగొండపాలెంలో క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని నిత్య అన్నదానం చేస్తున్నారు. నియోజకవర్గంలో ముఖ్య నేతలను కలుపుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. ప్రస్తుత మంత్రి యర్రగొండపాలెం నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండగా ఆయన సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. అయితే ఆదిమూలపు సురేష్ ఎంతవరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగానే మారింది. కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసారి బరిలో దిగుతున్నారు. నిన్న మొన్నటి వరకు వైసీపీలోనే ఆ పార్టీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌పై వ్యతిరేకంగా ఒక వర్గంగా ఉండిపోయారు. చివరకు దద్దాల నారాయణ యాదవ్‌కు అధిష్టానం టిక్కెట్టు ఇవ్వడంతో బుర్రా మధుసూదన్ యాదవ్ వ్యతిరేకంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో బుర్రా దద్దాలకు సహకరిస్తారా దద్దాల ఓటమికి పనిచేస్తారా అనేది ప్రశ్నార్థకం. అయితే కందుకూరు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగాలనే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ అధిష్టానం బుర్రాకు కందుకూరు టిక్కెట్టు ఇస్తే ఓకే. లేకుంటే కనిగిరిలో ఉన్న దద్దాల నారాయణ యాదవ్ ఓటమికి తప్పకుండా ప్రయత్నిస్తాడన్న ప్రచారం జరుగుతుంది. ఇక మంత్రి ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెంను వీడి కొండేపిలోనే తిష్టవేశారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. భారీ స్థాయిలో పరిచయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎ కొండేపిలో విస్తృతంగా పర్యటిస్తూ పరిచయాన్ని పెంచుకుంటున్నారు. మార్కాపురం, గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేలను పార్టీ అధిష్టానం అటు ఇటు మార్చిన విషయం విధితమే. దీంతో అన్నా రాంబాబు మార్కాపురంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించగా నేడు కుందురు నాగార్జునరెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలోకి అడుగుపెట్టనున్నారు. నేటి నుంచి గిద్దలూరు నియోజకవర్గంలో పరిచయ కార్యక్రమానికి శ్రీకారం పలకనున్నారు.

తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులు దాదాపు ఖరారు :

తెలుగుదేశం పార్టీలో ఏ నియోజకవర్గం నుంచి ఎవరు బరిలో దిగనున్నారో అభ్యర్థులు దాదాపు ఖరారు అయినట్లే. ఒంగోలు నుండి దామచర్ల జనార్ధన్, కొండేపి నుంచి డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి నుంచి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం నుంచి ఎరిక్షన్‌బాబు, గిద్దలూరు నుంచి ముత్తుముల అశోక్‌రెడ్డి అభ్యర్థులు దాదాపు ఖరారు అయినట్లే. దర్శి నియోజకవర్గం నుండి తెలుగుదేశం, జనసేన ఎన్నికల పొత్తులో భాగంగా దర్శి నియోజకవర్గం జనసేకు కేటాయించే అవకాశం ఉంది. మార్కాపురంనియోజకవర్గం కూడా కొంత పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలినచోట్ల అభ్యర్థులు ఖరారు కావడంతో వారు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతిపక్షంలో ఉన్న వీరు వైసీపీ ఆగడాలను ఎండగడుతూ ప్రజల మధ్యన ఉంటూ పోటీకి సిద్ధమయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వారి ప్రచారాన్ని మరింత జోరు పెంచారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న గరికపాటి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన జాగర్లమూడి బంగారు బాబు శివ పార్వతి దంపతుల కుమారుడు వరుడు వెంకట శ్రీకాంత్, వధువు ప్రసన్న కుమారి వివాహ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట రామారావు, గరికపాటి గోపి, గరికపాటి పవన్, బేతపూడి రామారావు, వీరపనేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు దర్శిలో శివన్న ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-దర్శి : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 16వ తేదీ ఉదయం ఉదయం 7 గంటలకు దర్శి పట్టణంలోని 17 వార్డులో మన దర్శి మన శివన్న కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు కురిచేడు మండలం పడమర నాయుడు పాలెంలో కార్యక్రమంలో పాల్గొంటారని సందిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు, బుచేపల్లి అభిమానులు పాల్గొనాలని కోరారు.

సుమన్ టీవీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో సుమన్ టీవీ నూతన ప్రాంతీయ కార్యాలయాన్ని జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ ప్రారంభించారు. నిర్వాహకులు ఎస్. కె రసూల్, ఎస్. కె ఫరూక్, జానీలు ఆహ్వానం మేరకు సుమన్ టివి యాంకర్ రోషన్, సుమన్ టీవీ సి.ఓ, మరియు బ్రాంచ్ మేనేజర్ ఫణిలు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు వెంకట్ మాట్లాడుతూ రాజకీయాలను ప్రజలకు తెలియడంలో సుమన్ టీవీ మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటంలో సహకారం అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు తాజా కధనలను నిర్భయంగా ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం సుమన్ టీవీ నిర్వాహకులు గరికపాటి వెంకట్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మొక్కజొన్నలో సరైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులతో పాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో గురువారం జాతీయ ఆహార భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తూ మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు మాట్లాడుతూ మొక్కజొన్న పంట ఏనుగు పంట వంటిదని ఈ పంట ఎక్కువ నీటిని, ఎక్కువ పోషకాలను, వినియోగించుకొని పెరుగుతుందని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖ సూచనలను పాటించి పలు రకాలైన యాజమాన్య పద్ధతులను నిర్వహించినట్లయితే మొక్కజొన్నల్లో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, వెంకట్రావు, మహిళా రైతులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నాయుడు పాలెంలో 'మన ఊరికి మన శివన్న'

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమర నాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహించబడుతుందని మాజీ ఎంపీపీ మెరువ సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ పార్టీ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు బూచేపల్లి అభిమానులు భారీగా తరలి రావాలని అలాగే సచివాలయ కన్వీనర్లు మండల కన్వీనర్లు జడ్పీటీసీ, ఎంపీటీసీలు గ్రామపంచాయతీ ప్రెసిడెంట్లు ఏఎంసి డైరెక్టర్లు ఎస్సీ సెల్ అధ్యక్షులు జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు వార్డు మెంబర్లు వాలంటీర్లు గృహసారథులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం కోరారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

- పలువురు ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు డుమ్మా
- గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రతి మూడు నెలలకు ఒకసారి మండలంలోని గ్రామీణ ప్రాంతల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం అధికారులు ప్రజా ప్రతినిధులు మొక్కుబడుగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే గురువారం పిసిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తాల జఫన్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పది గంటలకు ప్రారంభం కావాలసిన సర్వసభ్య సమావేశం ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో కోరం గంటన్నర సేపు వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 11 గంటల తర్వాత ఇద్దరు ఎంపీటీసీలు సమావేశానికి వచ్చారు. ఈ సమావేశానికి 10 మందికి పైగా సర్పంచ్‌లు 25 మందికి పైగా అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో సమావేశం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చాయి. అనంతరం ఎంపీపీ పలువురు అధికారులకు చరవాణితో సమాచారం అందించడంతో సమావేశం ప్రారంభమైన కొంతసేపటి తర్వాత మొక్కుబడిగా మరి కొంత మంది అధికారులు హాజరయ్యారు. చౌటగోగులపల్లి గ్రామానికి గత మూడు నెలలుగా నీళ్లు రావటం లేదని తమ గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గత సమావేశాల్లో అర్జీలు అందించనప్పటికీ నేటి కూడా పరిష్కారం కాలేదు. గ్రామంలోని సమస్యలపై సంబంధిత అధికారులు అడిగితే సమాధానం చెప్పడం లేదని , కనీసం సమావేశాలకు ప్రజాప్రతినిధులను కూడా పిలవటం లేదని నేడు సర్వసభ్య సమావేశానికి సర్పంచులు హాజరు కాకపోవడానికి ఇంతకంటే కారణం ఏం కావాలని కోఆప్షన్ సభ్యులు నజీర్ భాష అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. ముద్దపాడు గ్రామానికి రామతీర్థం జలాలు రావడం లేదని వసతులు లేవని సర్పంచ్ ఆర్దబ్యా ఎస్ ఏఈని అడిగారు. త్వరలో రామతీర్థం జలాలు వచ్చేందుకు ప్రయత్నిస్తామని సమాధానం ఇచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ మండలంలో రైతులకు 93 విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇంకా 30 మందికి త్వరలో కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని 24 మంది అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకున్నారన్నారు. అనంతరం ఐఒపిఆర్డి మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ప్రణాళికలను అనుసరించి గ్రామ పంచాయతీల్లో నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు తోడ్పడాలన్నారు.

సమావేశానికి సర్పంచ్‌లు తప్ప అధికారులు ఎంపీటీసీలు ఉంటే చాలు

సర్వసభ్య సమావేశానికి పలువురు సర్పంచులు డుమ్మా కొట్టారని కోఆప్షన్ సభ్యులు నజీర్ భాష సభలో లేవనెత్తగా తక్షణమే స్పందించిన ఎంపీపీ మండల సమావేశానికి కావాల్సింది సర్పంచ్‌లు కాదని కోరం కోసం ఎంపీటీసీలు అధికారులే తప్ప సర్పంచులతో సంబంధం లేదని ఎంపీపీ సంచలన వాఖ్యలు చేసారు. ఎంపీపీ జఫన్య ఇన్‌ఛార్జి ఎంపీడీవో డివి రమణారెడ్డి తహసీల్దార్ ఆరవ పద్మావతి జడ్పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీ కాంతం అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు బాలింతలకు నాణ్యమైన శుభ్రమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ సరోజినీ అన్నారు. గురువారం పెదఅలవల పాడు సెక్టార్ పరిధిలోని చింతలపాలెం చౌటగోగులపల్లి పెదఅలవలపాడు మెయిన్ మినీ కొత్తూరు మినీ, వడ్డెపాలెం వెంగలాపురం మెయిన్ ఎస్సీకాలనీ పోతవరం మారెళ్ళ మెయిన్ ఎస్సీ కాలనీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోని అంగన్‌వాడీ టీచర్లు కొత్తగా విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టాలని ప్రతి ఒక్కరూ సర్వే రిజిస్టర్లలో మార్పుచేర్పులు తప్పకుండా చేపట్టాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా తమ చిన్నారులకు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలను పంపించాలని సూచించారు. అంతకుముందు తనిఖీల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో కొత్త విద్యార్థుల నమోదు జరుగుతుందా లేదా సర్వే రిజిస్టర్ రాస్తున్నారా లేదా విద్యార్థులకు ఎలాంటి భోజనం పెడుతున్నారు అనే విషయాలతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట అంగన్వాడి టీచర్లు ఆయాలు ఉన్నారు.

ట్యాంకర్‌ని ఢీకొన్న టిప్పర్

- తృటిలో తప్పిన పెనుప్రమాదం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగరపంచాయితీ పరిధి కురిచేడు రోడ్డులో గురువారం ఉదయం కురిచేడు వైపు వెళుతున్న వాటర్ ట్యాంకర్‌ని వెనుకవైపు నుండి వేగంగా వచ్చిన మట్టి టిప్పర్ ఢీ కొట్టడంతో ట్యాంకర్ ట్రక్టర్ నుజ్జు నుజ్జు అయ్యాయి. మట్టి ట్రిప్పర్ చింత చెట్టుకు బలంగా ఢీ కొట్టడంతో టిప్పర్ ముందు భాగం విడి భాగాలు చెల్లాచెదురు అయ్యాయి. ట్రిప్పర్ డ్రైవర్లను ఆసుపత్రికి తర లించారు. పెనుప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఆర్ అండ్ బి అధికారుల నిల్యక్షమే ప్రమాదానికి కారణం

దర్శి ప్రాంతంలో తరుచు ప్రమాదలకు అధికారుల నిర్లక్ష్యమే కారణం అని తెలుస్తోంది. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కారణంగా జులై నెలలో ఒంగోలు నుండి కాకినాడ వెళుతున్న పెండ్లి బస్సు ఎన్. ఎస్ పి కాల్వలోకి దూసుకొని వెళ్లిన సంఘటనలో 7మంది మృత్యువాత పడ్డారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చెయ్యక పోవడం, జిబ్రలైన్స్ స్పష్టంగా లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారుల ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రజాసేవలో జేసిఎన్ఎం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : సమాజ సేవలో జే.సి.ఎన్.ఎం సేవలు వెలకట్టలేనివని చెరువు గ్రామం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రకాశ వర్ధిని అన్నారు. గురువారం మండలంలోని చెరువు గ్రామంలో నివాసం చేస్తున్న పేదలకి,వృద్ధులకి జే.సి.ఎన్.ఎం ట్రస్ట్ అధ్యక్షుడు కన్నెగంటి జాన్ వెస్లీతో కలిసి ఆమె చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరువు గ్రామం పాఠశాల ప్రధానోపాధ్యారాలు ఎం.ప్రకాశ వర్ధిని పాల్గొని పేదలకి,వృద్ధులకి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ సాయం చేయడంలో దైవత్వం నిండి ఉంటుందన్నారు. చాలా మంది సాయం చేయడంలో ఆలోచిస్తారు కాని సహాయం చేసే గొప్పవారు అనేకులు ఉన్నారన్నారు. మనం చేసే సాయం చిన్నదైనా పెద్దదైనా అది కాదు ముఖ్యం సాయం చేసే మనసుది గొప్పతనం అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని ఊరికే అనలేదు ఎంతో మంది అభాగ్యులు, అనాధలు, పేదలు, నిరుపేదలు, వీరందరికీ సాయం చేయడం అందరి యొక్క కర్తవ్యం అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయురాలు జోగి శ్యామసుందరి మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు కన్నెగంటి జాన్ వెస్లీ మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తోట సహదేవుడు, పాస్టర్ మోజెస్, సుజాత, జమళ్ళమూడి సుజ్ఞానం, కటికల దేవ పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన కామూరి రమణారెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : మార్కాపురం డిఎస్పి బాల సుందర్‌రావును కొమరోలు వైఎస్సార్ సిపి నాయకులు, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి అర్ధవీడు జడ్పిటిసి చెన్ను విజయ, అక్కి పుల్లా రెడ్డి, ఎంపీపీ ఓసురారెడ్డి, రామనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, రమణలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభా కాంక్షలు తెలిపారు.

అభినందనలు తెలిపిన సారె.నాయుడు

విశాలాంధ్ర-కొమరోలు : మార్కాపురం డివిజన్ నూతన డిఎస్పీ బాల సుందరరావుని కొమరోలు మండల జడ్పీటీసీ సారె వెంకట నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ బాల సుందర రావును కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బంద్ విజయవంతానికి కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధా నాలకు నిరసనగా వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు 16వ తేదీ శుక్రవారం దేశవ్యాప్తంగా జరిగే బందును విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ రైతు సంఘాల నాయకులు గురువారం మండల కేంద్రమైన కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్ మండలంలోని మంగాపురం గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని బందును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, మార్కాపురం సిపిఐ ఇన్చార్జి అందె నాసరయ్య, సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు నాయకులు పి వి కొండయ్య సిద్దయ్య సిగినంవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత పెదనారాయణ రెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలం లోని మంగాపురం గ్రామంలో ఇటీవల మరణిం చిన చినవేత పెద్ద నారాయణరెడ్డి సంస్మరణ సభ గురువారం మంగా పురంలో జరిగింది. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి సిపిఐ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అందె నాసరయ్య సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు నాయకులు పి వి కొండయ్య సిగినమ్ వెంకటేశ్వర్లు సుంకర అంజిరెడ్డి తదితరులు పాల్గొని పెద్ద నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

ఎస్సైకు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకన మిట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యత చేపట్టిన మాధవరావును గురువారం మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏం బాబురావు ఎఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య తెలుగు యువత నియోజకవర్గ నాయకులు పెరికెసుకుదేవ్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు అంకాల రోశయ్య టిడిపిమాజీ అధ్యక్షుడు నరసింహారావు కొనకనమిట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు వేంపాటి శ్రీకాంత్ రెడ్డినాయకులు తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతులు సమస్యల పరిష్కారానికి నేడు జరిగే దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం అమలు చేయాలన్నారు. కేరళ రాష్ట్రం అమలు చేస్తున్న రుణ విముక్తి చట్టాన్ని అమలు చేయాలన్నారు. రెండు లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించి రెండు వందల రోజులు పని కల్పించాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్ఠ పరచాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ వెంటనే నిర్మించాలన్నారు. విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహారం చాలన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి తాగునీరు సాగునీరు వెంటనే అందించాలన్నారు. జగనన్న భూ హక్కుల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. చుక్కల భూములను బంజర భూములను పేదలకు వెంటనే పట్టాలిచ్చి ఆదుకోవాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం 8వ తేదీన యర్రగొండపాలెం నియోజకవర్గ అన్ని మండలాల్లోనీ తహశీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విఆర్ఓ రాంబాబు కు అందజేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతులు, కార్మికులకు అన్యాయం చేస్తోన్న కేంద్రం

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : నరేంద్ర మోడీ పాలనలో రైతులు, కార్మికుల ఆదాయాలు బదులు కష్టాలు రెట్టింపు అయ్యాయని, ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధిలో ఆదాయం లేక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని శుక్రవారం జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో వామపక్షాల రైతు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతన్న కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు అదాని, అంబానీలకు కట్టబెడుతుందని అన్నారు. రైతులు పోరాటాల ద్వారా సాధించుకున్న మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయలేదని, కార్మికుల లేబర్ కోడ్లను కుదించి పాలన చేయటం హేయమైన చర్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ నిధులు తగ్గించి కూలీలకు జీవనాధారం లేకుండా బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా సమ్మెకు కాలరాస్తూ కాంట్రాక్టు లేబర్ విధానంతో శ్రమ దోపిడీకి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వము అవలంబించే రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను బుద్ధి చెప్పటానికి దేశ వ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలన్నారు. ఒంగోలు బస్టాండ్, పామూరు బస్టాండ్ పురవీధుల్లో కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు, సిపిఐ మండల కార్యదర్శి జిపిరామారావు ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, కాసిం పీరా, రాము తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సోషల్ మీడియాపై వైసీపీ ఫైర్

విశాలాంధ్ర-పెద్దారవీడు : యర్రగొండపాలెం టీడీపీ సోషల్ మీడియాపై వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు ఫైర్ అయ్యారు. మీడియా సమావేశంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా డబ్బులకు పనిచేస్తుందని, ఐ -టీడీపీ అంటూ చేసే వారి పనితీరు నియోజక వర్గంలో అట్టడుక్కు చేరిందని, వైసీపీ సోషల్ మీడియాను తట్టుకోలేక ఫేక్ అకౌంట్లు అంటూ ప్రెస్ మీట్లు పెట్టడం హాస్యాస్పదమన్నారు. వైసీపీ సోషల్ మీడియా వైసీపీ పార్టీ మీద, జగనన్న మీద, వైసీపీ ఇంచార్జ్ చంద్రశేఖర్ మీద అభిమానంతో పనిచేస్తున్నామన్నారు. వైసీపీ ఇంచార్జ్ చేస్తున్న సేవలను, కార్యక్రమాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటే వాటిని తట్టుకోలేక టీడీపీ సోషల్ మీడియా విలవిల్లాడుతుందన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ ఇంచార్జ్ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబును సైతం ఏకిపారేస్తాని కబడ్దార్ అంటూ టీడీపీ సోషల్ మీడియాను హెచ్చరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రతినిధులు న్యామత్ బేగ్, బ్రహ్మానందరెడ్డి, బెంజిమెన్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జేఏసీ ఉద్యమ కార్యాచరణ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఏపీ జెఎసి ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని యస్‌టియు జిల్లా అధ్యక్షులు యర్రయ్య పిలుపు నిచ్చారు. త్రిపురాంతకం మండలం లోని స్థానిక సీపీఐ కార్యాలయంలో యస్‌టియు మండల అధ్యక్షుడు జాన్ శామ్యూల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. యర్రయ్య మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అన్నారు. ఈ విధానాన్ని నిరసిస్తూ ఏపి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈనెల 14 న నల్లబ్యాడ్జీలు నిరసన తెలియపరచడం జరిగింది. 15 తేదీ అనగా ఈరోజు నల్ల బాడ్జీలతో మధ్యాహ్న భోజన విరామం సమయంలో తాలూకా లేదా పాఠశాలలో నిరసన తెలపాలని. 17న తాలూకా కేంద్రాల్లో ర్యాలీ, ధర్నా నిర్వహించాలన్నారు. 20న జిల్లా కేంద్రాల్లో ర్యాలీ, ధర్నా నిర్వహించాలి. 21 నుండి 24 వరకు రాష్ట్ర నాయకత్వం జిల్లా పర్యటన, 27న చలో విజయవాడ ఇలా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని కోరారు. అలాగే 30 శాతం ఐఆర్ మంజూరు చేయాలని, పెండింగులో వున్న డిఎ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జి పి యాఫ్, జడ్ పి యాఫ్,ఏపి జి యల్ ఐ, సరండర్ లీవులను బకాయిలు వెంటనే చెల్లించాలి అన్నారు. 2004 సెప్టెంబర్ ముందు రిక్రూట్ అయిన వారికి పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. డి ఎ,పి ఆర్ సి బకాయిలు చెల్లించి,హెల్త్ కార్డ్ అందించాలి అన్నారు.అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేశారు. యస్‌టియు నాయకులు హనుమంతరావు, సురేంద్ర, శ్యామ్, సుబ్బారావు, ఎతురు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి పంచాయతీ అయోధ్యనగర్ వాటర్ ట్యాంక్ దగ్గర రూ.7లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ బందారు మురళీ బాపూజీ,సిబ్బంది,ఆసాది అంకాలు రెడ్డి,పృధ్వి ధనుంజయ, నాసిక హనుమంతరావు,చల్లా భోగేశ్వరరావు,కర్ల హనుమంతరావు, షేక్ రబ్బాని, గుంటి బాలసుబ్రమణ్యం, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

- కరణంకు మద్దతు తెలిపిన యువకులు

మండలంలోని రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తిని,చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ని కలిసి వేటపాలెం మండలం యువకులు తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చీరాలలో వెంకటేష్ గెలుపుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నలమల్ల దావీదు,వేర్పుల రవి,మార్పు గోపి,భీమవరపు అలెక్స్, మార్పు ఇనయ్య,జంగా మరియదాస్,పిల్లి రాజేష్, ఆశోది జస్సి కుమార్, భాస్కరావు, కొమరబత్తిన భాను, దేవిడ్,సుబ్బారావు, పేరెడ్డి,ఎర్చెర్ల ఏసోబు,నూనె యోహాన్,మార్పు వెంకటేశ్వర్లు,గుమ్మడి ఆనందరాజ్,మార్పు సురేష్, కత్తి రంజిత్, సచ్చాల చిన్నారి పాల్గొన్నారు.

రా..కదలిరా.. సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - యద్దనపూడి : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రా..కదలిరా.. సభను విజయవంతం చేయాలని యద్దనపూడి మండల టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీన పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు గ్రామంలో జరగబోయే రా..కదలిరా కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా తరలిరావాలన్నారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని,పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి,అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై ధరలు రూపేణ బారం మోపి,సంక్షేమ పథకాల రూపంలో మోసం సేస్తున్నది. ప్రజల ప్రయో జనాలు కాపాడే విధంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్లు రాష్ట్రంలో వైసీపీ రహిత పాలన తీసుకుని రావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. తెలుగుదేశం, జనసేనపార్టీ శ్రేణులంతా తరలివచ్చి చంద్రబాబు సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య,గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్, ఈరపనేని వాసు, వి.సుబ్బరామయ్య,సింగ్ చంద్రశేఖర్, కర్లపుడి నారాయణ స్వామి,సూరి శెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, రాయుడు, సతీష్, బోయ పాటి సాంబశివరావు, ఈదల అనిల్, నిమ్మల సాంబశివరావు పెరవలి వెంకట్రావు పాల్గొన్నారు.

జగన్ను సాగనంపేందుకే రా...కదలి రా

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాటపాటి ప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : సైకో పాలనను సాగనంపేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా అంటూ పిలుపు నిచ్చారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు.పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధిలో రా..కదలిరా... బహిరంగ సభను ఇంకొల్లులో నిర్వహించనున్నట్లు తెలిపారు. వైసీపీ దౌర్జన్యాలు అరాచకాలను ప్రజలకు తెలియజేసి,సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న దౌర్జన్యకాండను ఎండ కట్టి ప్రజలను చైతన్యం చేసేందుకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారన్నారని చెప్పారు. వైసిపి దౌర్జన్యాలు ఎదుర్కొంటూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహాశక్తిగా ఆవిర్భవించిందన్నారు.వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు.రా కదలిరా పేరుతో అధినేత చంద్రబాబు నాయుడు తారకరామా విజయభేరి ప్రాంగణంలో ఈ నెల 17న సభ నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ సభకు పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రా కదలిరా సభతో వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలకాలన్నారు.కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు,నాయకులు జీవి నాగేశ్వరరావు, వి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు : ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఒంగోలులో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ జియో నేషనల్ హెడ్ అమితేష్ ఆనంద్ మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడంతోపాటు, పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యం అన్నారు. నూతన కార్యాలయం ఒంగోలు పాత గుంటూరు రోడ్డులోని, గుప్తాస్ మిడ్ టౌన్ షాప్ నెంబర్ 19 లో ఏర్పాటు చేశామన్నారు. బజాజ్ అలియంజ్ తమ వినూత్న ప్రొడక్టులు పరిష్కారాలను ఒంగోలు ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్గా ఉపయోగపడుతుందని చెప్పారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీల ఆటోను ఏల్చూరు గ్రామ సమీపంలో వెనుక నుంచి కారు ఢీకొన్న ఘటనలో గాయపడి నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను గురువారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. వైద్యులు సరిగ్గా వైద్యం చేయడం లేదని క్షతగాత్రులు ఎమ్మెల్యే ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు 12 గంటలు గడిచినా వైద్యులు రాకపోవడం, కనీసం ప్రథమ చికిత్స కూడా చేయకుండా ఒంటిపై చిన్న చిన్న గాయాలు, రక్తపు మరకలు అలానే ఉండటం, నొప్పులకు రెండు మాత్రలు ఇవ్వడం ధారుణమని అన్నారు. క్షతగాత్రులకు సత్వరమే చికిత్స ప్రారంభించాలని, అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. వైకాపా పాలన వేదనలో వైద్యం పేదల పాలిట సంకటంగా మారాయన్నారు. కేవలం ప్రచారం తప్ప పనితనం లేకుండా పోయిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం అమల్లోకి తీసుకుని వచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ చీరాల కోర్టు సముదాయాల ఆవరణలో న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. న్యాయవాదులు టి.శ్రీకాంత్ టాకూర్, ఏ.వి రాంబాబు, బి.అమృత్ కుమార్, పి.విజయలక్ష్మి,ఎన్.వి బ్రహ్మం దీక్షలో కూర్చున్నారు.వారికి తెదేపా యువనాయకులు ఎం.గౌరీ అమర్నాథ్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. అమర్నాథ్ మాట్లాడుతూ ప్రజల భూ యాజమాన్య హక్కులను కాలరాస్తూ అమల్లోకి తెచ్చిన ప్రజా వ్యతిరేక భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కోర్టులో వాదనలకు అవకాశం లేకుండా భూ యజమాని హక్కులను రెవెన్యూ అధికారులకు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. తెలుగు దేశం,జనసేన పార్టీలు సంఘీభావం తెలుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు,కాజా వేంకట సుబ్రహ్మణ్యం,న్యాయవాదులు,స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రా...కదలిరా...సభను విజయవంతం చేయాలి

నక్కా ఆనంద్ బాబు

విశాలాంధ్ర - వేమూరు : ఇంకొల్లులో జరిగే రా కదలిరా కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గ నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు.గురువారం వేమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేమూరు మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆనందబాబు మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 17వ తేదీన బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఇంకొల్లులో జరిగే ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. అందుకోసం పార్టీ నాయ కులకు గ్రామాలు వారిగా కార్యకర్తలతో చర్చించుకుని సమా యత్తం అవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ బాపట్ల పార్లమెంటరీ అధికార ప్రతినిధి జొన్నగడ్డ విజయబాబు మాట్లాడుతూ పార్టీ నాయకులు గ్రామాల్లో పార్టీ కార్యకర్త సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించుకుని వాహనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో చిట్టాబత్తిన చిట్టిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు దండే వెంకట సుబ్బారావు,రైతు విభాగం నాయకులు అమ్మిశెట్టి కిషోర్,షేక్ హనీఫ్,దొప్పలపూడి సుధాకర్, వేల్చుల జయప్రకాష్,మన్నే పసి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి అభినందనలు

విశాలాంధ్ర- టంగుటూరు: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశం జిల్లా ఎస్పి పరమేశ్వ రొరెడ్డిని అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులు ఆయన కార్యా లయంలో కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఎస్పిని సత్కరించి, అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు పి.సునీల్ కుమార్ నేతృత్వంలో దళితులకోసం చేస్తున్న సేవల గురించి వివరించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా అధ్యక్షులు కరవాది అనిల్, జిల్లానాయకులు ప్రసన్న కుమార్, కొండపి నియోజకవర్గ ఇంచార్జ్ సత్తల క్రాంతికుమార్ పాల్గొన్నారు.

బోడవాడలో పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని బోడవాడ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని తన సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.10,100 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై ఎస్.రమేష్ తెలిపారు. గ్రామాలలో పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి సమాచారం పోలీసులకు అందించాలని ఎస్సై తెలిపారు.

సిల్వన్‌రాజుకు మాతృవియోగం

విశాలాంధ్ర- టంగుటూరు: టంగుటూరు అరుంధతినగర్‌కు చెందిన ఇన్‌కంట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కురుగుంట్ల సిల్వన్ రాజు(ఐఆర్ఎస్) తల్లి వరమ్మ(75) బుధవారం సాయంత్రం వారి నివాసం వద్ద అనారోగ్యకారణంగా మృతిచెందారు. కురుగుంట్ల వరమ్మ మృతి పట్ల ఆమె కుమారుడు సిల్వన్‌రాజు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆమె అంత్యక్రియలు గురువారం స్థానిక టంగుటూరులోని స్మశనవాటికలో నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, పురపాలక మరియు పట్టణాభివృద్ధిశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ పిడిసిసి బ్యాంక్‌ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య వారి నివాసానికి చేరుకుని వరమ్మ పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించారు. సిల్వన్‌రాజు కుంటుంబానికి సానుభూతిని తెలియజేసారు. టంగుటూరు మాజీసర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, తెలుగుదేశం నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఇన్‌కంట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వర్లు, వైయస్సార్ సీపి నాయకులు బొట్ల రామారావు, బీసిడి ఉదయ్‌కుమార్, ఎంపిటీసి ప్రభుదాస్ తదితరులు నివాళులు అర్పించి సంతాపం వ్యక్తంచేసారు.

నమశ్శివాయపురంలో పల్లె పల్లెకి ప్రజాయాత్ర

విశాలాంధ్ర-కురిచేడు : టీడీపీ తలపెట్టిన పల్లెకి ప్రజా యాత్ర భాగంగా మండలంలోని నమశివాయపురం గ్రామంలో పరిటాల సురేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో జనసేన టీడీపీ విజయం తధ్యమని అన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన వైయస్సార్ పార్టీని ఓడించాలని అన్నారు వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశారని టిడిపి గెలిస్తే వ్యవస్థలో అన్నింటిని దారిలో పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు బాబు యోగేశ్వరరావు పురుషోత్తమ గ్రామస్తులు పాల్గొన్నారు.

18న కనిగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 18వ తేదీన ఆదివారం కనిగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయా లని మండల టిడిపి నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి పిలుపుని చ్చారు. గురువారం సాయంత్రం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సహకారంతో కనిగిరి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తారని తెలిపారు. గుంటూ రులోని శంకర కంటి వైద్యశాలలో ఉచిత ఆపరేషన్ చేయించి కళ్ల అద్దాలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, టీవీ కే సుబ్బారావు, మూవీ మౌలాలి, షేక్ చిన్న హజరత్, షేక్ ఆజారాంతుల్లా, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

బెంజిమన్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-ఒంగోలు : సోషల్ వర్క్ విభాగంలో పరిశోధక విద్యార్థి అయినటువంటి కర్రా హానోక్ బెంజిమన్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో సోషల్ వర్క్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ పర్యవేక్షణలో " ది ప్రొబ్లమ్స్ ఆఫ్ దళిత్ క్రిస్టియన్స్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ " అనే తులనాత్మక అంశం మీద చేసిన పరిశోధన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పర్యవేక్షకుడు డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్, పరిశోధక డాక్టరేట్ గ్రహీత కర్రా హానోక్ బెంజిమన్ తదితరులు ఒంగోలు లోని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డిని గురువారం లాంఛన ప్రాయంగా కలవడం జరిగింది. హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులను వి.సి.ప్రొఫెసర్ ఎం.అంజిరెడ్డి హృదయ పూర్వకంగా అభినందించారు. బెంజిమన్ ను ఏ.కే.యూ.సోషల్ వర్క్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ పి.వెంకట రావు, డాక్టర్ ఆర్. శ్రీనివాసులు తదితరులు అభినందించారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ నోడల్ ఆఫీసర్ కె.నాగరాజు ప్రారంభించారు. ఫిబ్రవరి 15వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ వారు డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ నుండి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా గురువారం యర్రగొండపాలెంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం మండల్లోని గ్రామాలలో అందరూ పొదుపు ప్రాముఖ్యత తెలుసుకోవాలి-పొదుపు చేయాలి. అందరూ సామాజిక భద్రత పథకాలు తీసుకోవాలి-అవి పొందాలి. అందరూ డిజిటల్ పేమెంట్ వ్యవస్థ గురించి తెలుసుకోవాలి-నగదు రహిత లావాదేవీలు చేయాలి. అందరూ బ్యాంకింగ్ ఫిర్యాదు వ్యవస్థ మరియు బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ వ్యవస్థ గురించి తెలుసుకోవాలి-పరిష్కారం పొందాలి. అనే ఈ ఐదు సూత్రాలను లక్ష్యంగా పెట్టుకొని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ వారి సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు రోజు ఈ యొక్క ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ నోడల్ ఆఫీసర్ కె.నాగరాజు ముఖ్య అతిధి పాల్గొని మాట్లాడుతూ బ్యాంకులో ఉన్నటువంటి అన్ని పథకాలు, బ్యాంక్ అకౌంట్ వలన ఉపయోగాలు, రుణాలు రి పేమెంట్, ఇన్సూరెన్స్ పథకాలు, డిజిటల్ పేమెంట్స్ యొక్క ప్రాముఖ్యత పైన తెలుపబడిన ఐదు సూత్రాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది. రైతులు, డ్వాక్రా మహిళలు ప్రభుత్వ బ్యాంకులలో తక్కువ వడ్డీకి లోన్లు తీసుకోవచ్చునని సకాలంలో తిరిగి చెల్లించడం వలన మీ యొక్క క్రెడిట్ సిబిల్ స్కోర్ పెరగడం జరు గుతుందని అందువలన ఎక్కువ రుణం పొందడానికి అవకాశం దొరుకుతుందని అలాగే ప్రతి ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఉన్న అన్ని పథకాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అందరూ బ్యాంకు లను సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవడం వలన మీరు ఆర్థికంగా, వ్యాపారం అన్నిటిలోనూ ముందుకు వెళ్లవచ్చునని తెలిపారు. యర్రగొండపాలెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ కె.నాగరాజు,ఎస్ఎస్‌టీ సీనియర్ కౌన్సిలర్ కె. నాగరాజు కంభం నుండి పాల్గొన్నారు. అలాగే స్థానిక కౌన్సిలర్లు పర్ల బాబురావు, గర్నెపుడు మార్కు, డ్వాక్రా యనిమేటర్లు, రైతులు పాల్గొన్నారు.

నీళ్ల కోసం.... రోడ్డెక్కిన ప్రజలు

- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని మేకలవారిపల్లి గ్రామ ప్రజలు మరియు తర్లుపాడులోని నాయుడుపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగునీరు లేక దాహమో మహాప్రభు అంటూ రోడ్లపై బైఠాయించి మొరపెట్టుకున్నప్పటికీ, ప్రజాప్రతిని నుండి గాని, ప్రభుత్వ అధికారుల నుండి గాని ఎలాంటి స్పందన లేకపోవడంతో ఒంగోలు మార్కాపురం జాతి రోడ్డుపై మండలంలోని మేకలవారిపల్లి గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించి తమ ఉదాహరణ తీర్చాలంటూ నినాదాలు చేసుకుంటూ ధర్నా నిర్వహించారు. ఇదే పరిస్థితి గత వారం పది రోజుల నుండి ఆ గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఉందని వెంటనే సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి గ్రామ ప్రజలు తీసుకెళ్లినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన కనపడకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో దాహం తీర్చమంటూ గ్రామాలలోని ప్రజలు రోడ్డు ఎక్కి రాకపోకలకు అంతరాయం కలిగించారు. మండల స్థాయి అధి కారులలో ఎలాంటి స్పందన కనిపించలేదు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నత అధికా రులు వెంటనే స్పందించి ఈ మండలంలోని గ్రామాలలో నీటి కొరతతో అల్లాడుతున్న గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సమగ్రమైన విచారణ జరిపి నీటి సౌకర్యం కల్పించాలని మహిళలు వాపోతున్నారు ఇప్పటికే స్త్రీ పురుష భేదం లేకుండా గ్రామాలలోని మహిళలు, బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.

సచివాలయంలో ఖాళీల సేకరణ

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ఎయిడెడ్ కుటుంబాలలో కారుణ్య నియామకాల కోసం సచివాలయంలో ఖాళీల సేకరణ చేయటం మంచి పరిణామమని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాసన మండలిలో ఎయిడెడ్ కుటుంబ సభ్యుల కారుణ్య నియామకాల విషయం ఎమ్మెల్సీలు ప్రస్తావించగా వారికోసం రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల్లో ఉన్న ఖాళీలను సేకరిస్తున్నందున కారుణ్య నియామకాల కోసం కృషి చేసిన ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,ఎంవి రామచంద్రారెడ్డి సచివాలయ సంఘ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల చిత్తశుద్ధి లోపంతోనే సమస్యలు

విశాలాంధ్ర - చీరాల : అధికారుల చిత్తశుద్ధి లోపంతోనే చీరాల అభివృద్ధి సాధన సమితి చెప్పిన నియోజకవర్గ సమస్యలు ఎక్కడ వేసిన గొంగలిలా అక్కడే ఉందని శీలం రవికుమార్ అన్నారు.గురువారం చీరాల ఎన్జీవో హోమ్‌లో అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో చీరాల అభివృద్ధి కోసం ఇచ్చిన సమస్యల పరిష్కారం చెయ్యాలని విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చీరాల అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహం విషయంలో అధికారులు పాలకులు ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కారన్నారు. చీరాల దండుబాటలో మురుగు నీరు మంచి నీటిలో కలుస్తున్నాయని దీనిపై అధికారులు దృష్టి సారించాలన్నారు.స్మశాన వాటికల ఆక్రమణలు అరికట్టాలని అధికారుల చుట్టూ తిరుగుతుంటే అధికారులు సమస్యలు పరిష్కరించకుండా గాలికొదిలేసారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్,ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్చుతుని బాబురావు,జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు అంబటి పుష్పరాజు,బీసీ నాయకులు ఉటుకూరి వెంకటేశ్వర్లు గాదె హరిహరరావు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై లాఠీచార్జి చేయటం దారుణం

-అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు : ఢిల్లీ రైతులపై పోలీసుల పాశవిక లాఠీచార్జిను, సోనిక్ ఆయుధాల ప్రయోగాలను తీవ్రంగా ఖండించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరలు కల్పించాలని, ఏం.ఎస్.పి చట్టం చేయాలని, మోడీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ పంజాబ్ హర్యానా ఉత్తర ప్రదేశ్ రైతాంగం లక్షలాదిమందిగా నిరసన ప్రదర్శనను చేపట్టగా ఆ నిరసన ప్రదర్శన పై పోలీసులు అమానుషంగా లాఠీచార్జి జరిపారు. .రోడ్లపై భారీ గోతులను తవ్వింది అలాగే ట్రాక్టర్లు రాకుండా భారీ ఇనుప సీలలను నాటింది. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా రైతులు ఛేదించుకొని ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారన్నారు. పోలీసులు చేసిన పాశవిక లాఠీచార్జిలో రైతులను గాయపరిచారు. ఈ అమానుష లాఠీ చార్జి ని, మోడీ ప్రభుత్వ రతు వ్యతిరేక విధానాలను అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు గత మూడు నెలలుగా రైతులు కనీస మద్దతు ధరల చట్టం చేయకపోతే ఢిల్లీలో నిరసనను తెలియజేస్తామని చెబుతూ వచ్చారు. అయినా రైతుల విజ్ఞాపనను మోదీ ప్రభుత్వం పెడచెవిని పెట్టి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల పరంచేయాలని దుర్బుద్ధితో రైతులపై దుర్మార్గమైన దాడికి పోనుకుంది. ఒకవైపు చర్చలనీ పిలుస్తూనే రెండోవైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కనీస మద్దతు ధరల కమిటీలో రైతు ప్రతినిధులను నియమించకుండా ప్రభుత్వ అనుకూల వ్యక్తులు నియమించుకొని రైతాంగానికి తీరని అన్యాయం చేసింది. రైతులపై నిర్బంధాన్ని ఆపి తక్షణమే రైతాంగంతో చర్చలు జరిపి కనీస మద్దతు ధరలు చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతులు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని గత ఉద్యమంలో మరణించిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుందన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలి

- ఎంపీపీ నాంచారమ్మ

విశాలాంధ్ర-కొల్లూరు : అనుమతులు లేకుండా చేపడుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు చేపట్టాలని వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యుడు కొల్లూరు మండలపరిషత్తు సమావేశంలో డిమాండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. గురువారం కొల్లూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అధికారులు ప్రజాప్రతి నిధులకు ఎటువంటి సమాచారం లేకుండా ఇష్టానుసారం ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహింపు కుంటున్నారంటూ తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేశారు. ఇటీవల కొల్లూరు మండలంలోని పెదలంక అరవింద వారధి సమీపంలో భారీ యంత్రాలతో చేపడుత్ను ఇసుక తవ్వకాలపై అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడే ధ్వజమెత్తడం ఇసుక అక్రమ తవ్వకాలు చేపడుతున్న తీరును అద్దం పట్టేలా మారింది. కృష్ణా నదిలో అక్రమంగా భారీ అగాధాలు పెట్టి చేపడుతున్న ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భజలాలు అడుగంటి లంక గ్రామాలలో తాగు, సాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అధికారులు కళ్లు తెరిచి అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేచి తిరిగి పునరావృతం అవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలలో రోడ్లు వేయకుండా గృహ నిర్మాణాలు చేపట్టాలంటే ఎలా సాధ్యపడుతుందని మరికొంతమంది అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులు అధికారులను నిలదీశారు. దీనిపై స్పందించిన ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, ఎంపీడీఓ లక్ష్మీకుమారిలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది గ్రామాలలో ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ వారి భాగస్వామ్యంతో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అరకొరగా హాజరైన ఎంపీటీసీ సభ్యులతో చివరకు మండల పరిషత్తు సమావేశం నామమాత్రంగా ముగిసింది. జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-కొల్లూరు : రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాల భారిన పడిన సంఘటన గురువారం రాత్రి మండల కేంద్రం శివారు గాంధీనగర్ వద్ద చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం మండల పరిధిలోని క్రాపకు చెందిన కామినేని వెంకటేశ్వరరావు తొమ్మిదో తరగతి చదువుదుతున్న తన కుమారైను కొల్లూరులోని ప్రైవేటు నుంచి ద్విచక్రవాహనంపై తీసుకొని తన స్వగ్రామం వెళుతున్నాడు. అదే సమయంలో వెనుక మరో ద్విచక్రవాహనంపై వెళుతున్న మొసలిపాడుకు చెందిన అజయ్, అశోక్‌లు ఎదురుగా మరో వాహనాన్ని దాటుకుని తమవైపు దూసుకువస్తున్న లారీను తప్పించేందుకు తమ వాహనాన్ని పక్కకు పోవటంతో ఎదురు వెళుతున్న వెంకటేశ్వరరావు వాహనాన్ని ఢీకొట్టారు. వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టిన వెంకటేశ్వరరావు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం తమను దాటుకుని ముందుకు వెళుతున్న లారీ చక్రాలకు తగిలి రెండు ద్విచక్రవాహనాలపై వెళుతున్న నలుగురు కింద పడి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు 108 వాహనం సాయంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. లారీని కొల్లూరు పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

వైసీపీ అరాచక పాలన చరమగీతానికి ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఈ నెల 17వ తేదీ శనివారం పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు పరిధిలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే రా..కదలి రా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు అన్నారు.చీరాల నియోజకవర్గ రా కదలి రా బహిరంగ సభపై విస్తృతస్థాయి సమావేశాన్ని చీరాల టీడీపీ ఇన్‌ఛార్జి మద్దులూరి మాల కొండయ్య తనయుడు,యువనాయకులు గౌరీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు చీరాల నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధమయ్యారని, రానున్నది తెదేపా ప్రభుత్వమేనన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచ నపల్లికి చెందిన కాజా ప్రతాప్, వడ్ల పూడి సాంబశివరావులుఅద్దె బండ్లపై చిరు వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. సొంత బండ్లు లేని తమకు తోపుడు బండ్లను అందజేయ వలసిందిగా నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకు న్నారు. కాజా ప్రతాప్, వడ్లపూడి సాంబ శివరావుకు జీవనోపాధి నిమి త్తం నారా లోకేష్ గురువారం టీడీపీ నాయకులచే తోపుడు బండ్లను అందజేయి ంచారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల రూరల్ టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, మంగళగిరి నియోజక వర్గ తెలుగు రైతు కార్యదర్శి కొలంటి మహేష్, మహిళా అధ్యక్షురాలు దాసెట్టి అరుణ, మారుమాక లాజర్ ఉన్నారు.

విభజన హామీలు పరిష్కరించని ప్రభుత్వాలు

నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ఆంధ్రరాష్ట్రం విడిపోయి ప్రత్యేకంగా ఏర్పడి పది సంవత్సరాలు అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆనాటి విభజన హామీలు నేటికీ పరిష్కరించగా తాత్సారం చేస్తూ వస్తున్నాయని జన విజ్ఞాన వేదిక నాయకులు,నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని వెదుళ్ళపల్లి గ్రామంలో చైతన్య భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 విభజన తర్వాత విభజనలో ఉన్న హామీలు ప్రత్యేక హోదాను పాలకులు మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.విభజన సమయంలో పొందుపరిచిన విధంగా రాష్ట్రానికి ఐదు సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పిస్తామని చెప్పారు.ఈ విషయంపై అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బిజెపి నాయకులు తాము అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు పెడతామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కానీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తటం లేదని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో ప్రత్యేక హోదా వస్తే ఎన్నో కంపెనీలు వస్తాయన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక హోదాపై మాట్లాడకుండా ఉండటం గర్హనీయమన్నారు. ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలాన్ని గడుపుతున్నారని తెలిపారు. దీనిపై నవ్యాంధ్ర చైతన్య వేదిక ఆధ్వర్యంలో ,ప్రజలకు చైతన్య పరిచే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టామని చెప్పారు. సభలు, సమావేశాలు కరపత్రాలు ముద్రించి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఉత్తమ ప్రజా సేవకుడు కామ్రేడ్ ధర్మబిక్షం

సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : ఉత్తమ విలువలతో రాజకీయ నాయకుల్గా కాకుండా ప్రజా సేవకుడుగా నైతిక విలువ లతో నిబద్ధతతో పనిచేసిన జాతీయ గీత పనివార్ల సంఘం మాజీ అధ్యక్షులు, సీపీఐ సీనియర్ నాయకులు మహా వ్యక్తి కామ్రేడ్ ధర్మబిక్షం అని రాష్ట్ర గీత పనివారాల సంఘం నాయకులు, సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య కొనియాడారు. గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మబిక్షం 102వ జయంతి సందర్భంగా మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన ఈ సభకు కాశయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం పనిచేశారని ధర్మబిక్షాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వతంత్ర పోరాటంలో పోరాడిన యోధుడని కొనియాడారు. కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి కార్మిక పక్షపాతిగా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ధర్మబిక్షం అని అన్నారు. ముందుగా ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ధర్మబిక్షం రెండు పర్యాయములు ఎంపీగా, మూడు పర్యాయ ములు ఎమ్మెల్యేగా గెలుపొంది జాతీయ స్థాయిలో చేతి వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేశారన్నారు. వారి హక్కులు, చట్టాల కోసం ఉద్యమాలు చేసిన ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని ఆచరించాలని అన్నారు. ప్రముఖ న్యాయవాది వాకా రాంగోపాల్ గౌడ్ మాట్లా డుతూ గీత పనివారల సంఘం ఏర్పాటు చేసి గౌడ కుల స్తుల హక్కుల కోసం ఆయన చివరివరకు పోరాడా రన్నారు. పలు కార్మిక సం ఘాల స్థాపనలో ధర్మబిక్షం ప్రధాన పాత్ర వహించి 'కార్మిక పక్షపాతి'గా గుర్తింపు తెచ్చుకు న్నారన్నారు. ఈ సమావేశంలో కారుమంచి రామారావు, పండేటి సాంబశివరావు, జాలాది జాన్ బాబు, భూపతి, రమేష్, వాకా మంగారావు, వాకా మాధవరావు, తాత కోటయ్య, కాగితాల స్వాతి గౌడ్, తిరువీధుల కిరణ్, వెంకట రత్నం, శంకర్రావు, అర్జున్, గీత కార్మిక నాయకులు పాల్గొన్నారు.

డీఎస్పీ రామచంద్రుడును కలిసిన ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : సాధారణ బదిలీలలో భాగంగా ప్రకాశం జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా రామచంద్రుడు నియమితులయ్యారు. పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ గురువారం ఒంగోలులో డిఎస్పీ రామచంద్రుడిను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

రా..కదలి రా...విజయవంతం చేయాలి

- వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 17 వ తేదీ శనివారం పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు పరిధిలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే రా..కదలి రా బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలసి రా కదలి రా సన్నాహక సమావేశం నిర్వహించారు.ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పీడిత వర్గాలను ఏకం చేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ నెల 17న ఇంకొల్లు లో జరిగే రా కదలి రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.బాపట్ల నియోజకవర్గము నుండి సుమారు 25వేల మందితో రా కదలి రా కార్యక్రమానికి తరలిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో తానికొండ దయా బాబు,తాత జయప్రకాశ్ నారాయణ,నామన శివన్నారాయణ,తోట నారాయణ, పిల్లి మాణిక్యరావు,వడ్రాణం హరి బాబు, శ్రీనివాసరావు, బాలాజి, మురళి, భూపతి రావు, శ్రీనివాస రావు,ముక్కామూల శివ, అఫ్జల్ పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు సుపరిపాలనకు పునాదులు

విశాలాంధ్ర-గుంటూరు : వలంటీర్లు అందిస్తున్న సేవలు సుపరిపాలనకు పునాదులు వంటివని వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అమూల్యమైన సేవలు అందిస్తున్న వలంటీర్లను అభినందించడానికి ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను ఎంపిక చేసి వారికి సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కైపు

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి గురు వారం ఆయన నివాసంలో కలిశా రు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి యువత చేస్తున్న ప్రయత్నాలు తదితర అంశాలపై ఆయనతో ప్రస్తావించా రు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఏఆర్ఎం పాఠశాల విద్యార్థికి ఇన్‌స్పైర్ అవార్డు

విశాలాంధ్ర - చీరాల : ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని2023-24 సంవత్సరానికి ఇన్‌స్పైర్ మనక్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా పాఠశాల విద్యార్థిని అంజని ప్రదర్శించిన ఏటీఎం తెఫ్ట్ అలారం అనే ప్రాజెక్టుకు రూ.10000ల నగదు పారితోషికం ప్రకటించారని ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు తెలిపారు. గురువారం ఆంధ్రరత్న పురపాలక పాఠశాల ఆవరణలో ఇన్‌స్పైర్ అవార్డు గెలుపొందిన విద్యార్థిని అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ ఉపాధ్యాయులు యన్నం యలమందేశ్వరరావు, పవని భానుచంద్రమూర్తి,కె రాజేంద్ర ప్రసాద్,వై గాంధీ,జి బాల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ రక్షక్ చీరాల అధ్యక్షురాలిగా పద్మిని

విశాలాంధ్ర - చీరాల : సమాచార హక్కు రక్షక్ చీరాల నియోజకవర్గ అధ్యక్షురాలిగా నియోజకవర్గానికి చెందిన కారంపూడి పద్మిని ఎంపిక య్యారు. గురువారం కారంపూడి పద్మిని చీరాల డిఎస్పీ ప్రసాదరావు చేతుల మీదుగా నియామక పత్రం అందు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమాజ సేవలో తాను భాగస్వామి అవుతానానికి అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు సమాచార హక్కు చట్టం నియోజకవర్గ ఇంచార్జ్ తులసి చంద్రశేఖర్,నల్లా శివ, సాయి,నారాయణ,వనం రవిలు పాల్గొన్నారు.

మద్దతివ్వండి గెలుస్తా : చంద్రమౌళి

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేశానని పార్టీ పెద్దలు ఆశీర్వాదిస్తే గెలుస్తానని బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మాజీ జడ్పీటీసీ గుద్దంటి చంద్రమౌళి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు,అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కోరారు.గురువారం పర్చూరు టీడీపీ రా కదలిరా సభ ప్రాంగ ణంలో చీరాల అసెంబ్లీ టికెట్ కేటాయింపుకు మద్దతివ్వాలని బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ని కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి మాట్లాడుతూ టీడీపీ పెట్టిన నాటి నుంచి పార్టీ కోసం కృషి చేస్తున్నానని పార్టీ చీరాల ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే గెలిచోస్తానన్నారు. తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,గొట్టిపాటి రవికుమార్‌లను కోరామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, ఎర్రకులప్రసాదు, సయ్యద్ ముతహార్, సేలందేవరాజు,పొట్టేటి పాండు, సాంబార్ నరసింహ,గుర్రం తిరుమలేశరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : సిపిఎస్ రద్దుతో పాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ జెఎసి రాష్ట్ర కమిటి పిలుపుమేరకు గురువారం తాలూకా యూనిట్ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాల యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీవో సంఘ అధ్యక్షులు బివి శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులకు న్యాయం చేస్తారని చెప్పిన ముఖ్యమంత్రి అధికార అనంతరం ఆ మాట మర్చిపోయారని అన్నారు ఇప్పటికైనా ఉపాధ్యాయ ఉద్యోగుల ఆవేదనను ఆందోళనలను అర్థం చేసుకొని సమస్యలను పరిష్క రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 10 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏపీ జేఏసీ నాయకులు సబ్ కలెక్టర్ ఆఫీస్ లో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణుగోపాల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో స్థానిక యూనిట్ ప్రధాన కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్ మాజీ కార్యదర్శి నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, బాలా విజయకుమారి చేయి రెడ్డి రామచంద్రారెడ్డి, కోశాధికారి రవికిరణ్, జిల్లా ఈసీ మెంబర్లు పద్మనాభరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రవిచంద్రబాబు, మెడికల్ డిపార్ట్మెంట్ భగత్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు

విశాలాంధ్ర - నిజాంపట్నం : చంద్రబాబు తోనే ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య,టీడీపీ రాష్ట్ర నాయకులు పంతాని మురళీధరరావు,టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఓ.వెంకట్ యాదవ్, టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నిజాంపట్నం పంచాయతీ శివారు కోసూరువారిపాలెం, మరకవారిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా టీడీపీ,జనసేన పార్టీల మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన భవిష్యత్తు బాగుప డాలన్న చంద్రబాబుని రేపల్లెలో అనగానిని గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు. తెలుగుదేశం,జనసేన పార్టీల ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కూచిపూడి మోహన్ రావు,మరక ముసలయ్య, కొండెపు శ్రీను, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- బాపట్ల డిఎస్పీ వెంకటేశులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ వెంకటేశులు తెలిపారు.డిఎస్పీ వెంకటేశు లు మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో బార్ షాపుల యజమానులు రాత్రి 11లోపు షాపులు మూసివేయాలని చెప్పారు.ప్రజలు ఎవరు కూడా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడ దని,మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తాన్నారు.అర్ధరాత్రి సమయాలలో యువకులు విచ్చలవిడిగా తిరిగితే సహించేది లేదన్నారు.ఒక వేళ రాత్రి సమయంలో బయటకి రావలసి వస్తే తగిన గుర్తింపు కార్డు వెంట ఉండాలని పనులు చూసుకుని వెంటనే నివాసాలకు వెళ్లిపోవాల న్నారు.యువకులు ఎవరు కూడా వివాదాలలో తలదుర్చకుండ ప్రశాంతమైన జీవితం గడపాలని వివాదాలలో తల దూర్చి శాంతి భద్రతకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగి సంచరిస్తే పోలీసులకు ప్రజలు సమాచారం అందించి సహకరించాలన్నారు.రాత్రుల సమ యాలలో ఎవరైనా రహదారులలో తిరిగిన, షాపులు తెరిచి ఉంచిన చర్యలు తీసుకోవాలని పట్టణ సీఐ శ్రీనివాసులు,రూరల్ సిఐ శ్రీహరి, రూరల్ సర్కిల్ సీఐ హజరత్ బాబు,సిబ్బందికి డిఎస్పీ వెంకటేశులు ఆదేశాలు జారీ చేశారు.

అభ్యర్థి పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజ కవర్గం నూతన ఇన్‌ఛార్జిగా నియమితులైన దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం ఈనెల 19వ తేదీన కనిగిరి పవిత్ర కళ్యాణ మండపంలో జరుగుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. గురువారం కనిగిరి వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది.ఈ సందర్భంఆ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గానికి నూతన సమన్వయకర్తగా నియమితులైన దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. దద్దాలు నారాయణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గానికి నూతన ఇన్‌ఛార్జిగా పార్టీ అధిష్టానం నియమించడం జరిగిందని అన్నారు .కనిగిరి ప్రాంత వాసినైనా తనకు జగనన్న ఆశీస్సులతో మాజీ మంత్రి బాలినేని వాసన్న దీవెనలతోటి నూతన ఇన్‌ఛార్జిగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, కనిగిరి ఎంపీపీ ప్రకాశం, పిసి పల్లి ఎంపీపీ జఫన్య, వైసిపి కనిగిరి నియో జకవర్గం మహిళా అధ్యక్షురాలు సుజాత, కటికల వెంకటర త్నం, కొండయ్య మూలె గోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, కోఆప్షన్ సభ్యులు చింతం శీను, పిసిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొరారెడ్డి,కోఆప్షన్ సభ్యులు లింకన్ పాల్గొన్నారు.

నాగిరెడ్డి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కోన

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పంచాయతీ ఎంవీ రాజుపాలెం గ్రామానికి చెందిన సచివాలయం కన్వీనర్ ఆట్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో అగ్రహారంలోని శ్రీ గంగ గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు.అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి,వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎల్లాపుల ఏడుకొండలు, పార్టీ నాయకులు నాగేశ్వరరెడ్డి,పెద్ద శ్రీనివాసరెడ్డి, బెనర్జీ,సాగర్, అయ్యప్ప,రత్నం తదితరులు ఉన్నారు.

మానవ హక్కుల సెక్రటరీగా కసునూరి మౌలాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : భారతీయ మానవ హక్కుల నేషనల్ జాయింట్ సెక్రటరీగా కసునూరి మౌలాలిని, మల్లెబోయిన ప్రసాదిని ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా భారతీయ మానవ హక్కుల వైస్ చైర్మన్ సిద్దయ్య వద్ద నుండి నియామక పత్రాన్ని గురువారం పొందినట్లు తెలిపారు.

సుభానీ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : తిమ్మారెడ్డిపల్లి పేద కుటుంబానికి చెందిన షేక్ సుభానీ చిన్న వయసు లోనే మృతి చెందారు. ఆ పేద కుటుంబానికి మానవత సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రూ.27500 ను గురువారం సాయం త్రం అందజేశారు. కార్యక్రమం లో మానవత అధ్యక్షులు పోలక తిరుపతి రెడ్డి, కన్వీనర్ వెంది దండి వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యక్షులు బాషా మొహిద్దిన్, డైరెక్టర్ కాకు నాగేశ్వరరావు, పి. మాల్యా చలం, మితికల నారాయణ, హుస్సేన్, చాంద్ బాషా, మున్నెల్లి తిరుపతి రెడ్డి, వెంకట సుబ్బయ్య తదితరులు ఉన్నారు.